# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 276 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | నవంబర్ | 16-11-2024 | వెల : .రూ. 5.00





## బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు

- కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేసి బీఆర్ఎస్ నాయకులనే జైల్లో వేశారు
- విలువైన భూములను వడ్డీపావుసేరులో గుంజుకునే ప్రభుత్వం
- లగచర్ల రైతన్నలతో కేటీఆర్ ములాఖత్

సంగారెడ్డి,

కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని కావాలనే జైల్లో పెడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ -మిగతా 2 లో




## పతంజలికి యజమాని నేను కాదు..

- ఈ సామ్రాజ్యం మొత్తం దేశ ప్రజలదే
- రామ్‌దేవ్ బాబా కీలక ప్రకటన

న్యూఢిల్లీ,

పతంజలి యాజమాన్యానికి సంబంధించి యోగా గురువు బాబా రామ్‌దేవ్ పెద్ద విషయం చెప్పారు. లక్షల కోట్ల రూపాయల ఆస్తులకు తాను గానీ, ఆచార్య బాలకృష్ణకు గానీ యజమాని కాదని బాబా రామ్‌దేవ్ స్పష్టం చేశారు. హరిద్వార్‌లోని పతంజలి యోగపీఠ్‌లో స్పెక్లింగ్ చేస్తున్న ఆయన కంపెనీ యాజమాన్య -మిగతా 2 లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే



- కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా తెలంగాణ రాష్ట్రం
- కేసీఆర్ బాటలోనే సీఎం రేవంత్ రెడ్డి
- తిట్ల పురాణంతో తెలంగాణ పరువు తీస్తున్నారు
- పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- చర్చల వ్యవహారం..కలెక్టర్‌పై దాడి వరకు వెళ్లింది
- మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు...
- పేదల ఇళ్లు కూల్చివేతకే తాము వ్యతిరేకం
- మూసీ పరివాహక ఇళ్లల్లో నేడు బీజేపీ నేతల నిద్ర
- రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారు
- శిల్పకళావేదికలో 21 నుంచి 24 వరకు లోక్ మంథన్
- మీడియా సమావేశంలో బీజేపీ నేత, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):హైదరాబాద్,

మాజీ సిఎ కెసిఆర్ బాటలోనే.. రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల డిఎన్ఎ ఒక్కటేనని.. రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. మాటలు, విమర్శలతో రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ లతో తెలంగాణకు -మిగతా 2 లో



## ఢిల్లీలో క్షీణించిన వాయు నాణ్యత

ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన నగరాల్లో రెండోస్థానం

న్యూఢిల్లీ,

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది. వాయు నాణ్యత అత్యంత దారుణంగా క్షీణించింది. మూడవ రోజు వరుసగా సీవియర్ కేటగిరీ నమోదు చేసింది. ప్రపంచంలో అత్యంత కలుషితమైన రెండవ నగరంగా ఢిల్లీ నిలిచింది. ఢిల్లీలో ఇవాళ ఉదయం ఏడు గంటలకు ఎయిర్ -మిగతా 2 లో

## భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు

- బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో లగచర్లలో దాడులు
- ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం



భైంసా,నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):

నిర్మల్ జిల్లా భైంసాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో వారి -మిగతా 2 లో



## ఆదివాసి మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశాం

- గిరిజనులకు అత్యున్నత గౌరవం ఇచ్చిన ఘనత మాదే
- పీఎం జన్‌మన్ యోజన పథకం ఘనత ముర్ముదే
- బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నివాళి
- బిర్సాముండా పేరిట పోస్టల్ స్టాంపు ఆవిష్కరణ
- ఆదివాసీలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్న మోడీ

పట్నా,నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):

దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి -మిగతా 2 లో






## గత పాలనలో అనుకున్న ఎక్కువే విధ్వంసం

- అచ్చిరాని పాలనలో 30 సంవత్సరాలు వెనక్కుపోయాం
- రూ. 30 వేల కోట్లు ఇసుక దోపిడీ చేశారు
- అధికారులను మార్చిమార్చి సమయాన్ని వృథా చేశారు
- ఏపీ సీఎం నారా చంద్రబాబు

అమరావతి, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):

ఏపీ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ప్రజలు మహా ఉద్యమంలా మునుపెన్నడూ చూడాని చైతన్యంతో ఓట్లు వేశారన్నారు. -మిగతా 2 లో

## సోయాబీన్‌కు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తాం



- ఉల్లికి సరైన మద్దతు ధర నిర్ణయించేందుకు కమిటీ
- పత్తికి మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటాం
- మహా రైతులతో వీడియో కాల్‌లో' రాహుల్ గాంధీ

నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):న్యూఢిల్లీ,

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ దూసుకుపోతుంది. అన్ని వర్గాల వారికి ఉపయోగపడేలా పథకాలు రచిస్తూ ముందుకు వెళుతోంది. ఆ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ సైతం మహారాష్ట్ర ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ మహారాష్ట్ర రైతులతో వీడియో కాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ బాధలను -మిగతా 2 లో

## డిసెంబర్ 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

- దేశ రాజధాని ఢిల్లీలో కౌన్సిల్ భేటీ
- 2025-26 బడ్జెట్‌పై చర్చించే అవకాశం




నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):న్యూఢిల్లీ,

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం డిసెంబర్ 21న జరగనుంది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో 2025-26 బడ్జెట్‌పై చర్చించనున్నారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల -మిగతా 2 లో

# ఆదివాసి మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశాం

(మొదటి తరువాయి)

గౌరవించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీ బిడ్డ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మొదట్లో ఆ పదవికి ఆమె పేరును ప్రతిపాదించగానే ముర్మును భారీ మెజారిటీతో గెలిపించాలని బిహార్ సీఎం నితీశ్ కుమార్ దేశం మొత్తానికి పిలుపునిచ్చారని ప్రధాని గుర్తుచేసుకున్నారు. పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనుల ప్రారంభ ఘనత ద్రౌపదీ ముర్మదే అని కొనియాడారు. ఆదివాసీల కష్టాలను తీర్చేందుకు ఈ పథకం ద్వారా రూ.24వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. బిహార్‌లో నిర్వహించిన సభలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా బీహార్‌లోని జాముయ్‌లో ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించి, ఆయన పేరిట పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. 6000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. గిరిజన సమాజాన్ని నిర్లక్ష్యం చేయడానికి గత ప్రభుత్వాలే కారణమని ప్రధాని మోడీ అన్నారు. గత ప్రభుత్వాల వల్ల గిరిజన సమాజం నిర్లక్ష్యానికి గురైందన్నారు. గిరిజన సమాజం దేశాభివృద్ధి రేసులో వెనుకబడింది. దేశ స్వాతంత్ర్యానికి ఒక పార్టీ లేదా ఒక కుటుంబం సహకరించిందని చేసే ప్రచారం తప్పన్నారు. గిరిజన సమాజంలోని ఎందరో మహానాయకులు త్యాగాలు చేశారని ప్రధాని మోడీ అన్నారు. గిరిజన సమాజం చేసిన కృషికి చరిత్రలో సముచిత స్థానం దక్కలేదన్నారు. ఏళ్ల తరబడి గిరిజన సంఘం నిర్లక్ష్యానికి గురైంది. గిరిజన సమాజం, సహకారం, త్యాగాన్ని తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులపై ఎలాంటి శ్రద్ధ తీసుకోలేదన్నారు. వారి జీవితాల్లోని కష్టాలను తగ్గించడానికి, మా ప్రభుత్వం 24 వేల కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి జన్మన్ యోజనను ప్రారంభించింది. దేశంలోని అత్యంత వెనుకబడిన గిరిజనుల ఆవాసాల అభివృద్ధికి ఈ పథకం భరోసా ఇస్తోందని అన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులకు మన ప్రభుత్వం వేల సంఖ్యలో శాశ్వత గృహాలను ఇచ్చిందని ప్రధాని అన్నారు. రాముడిని యువరాజును చేసింది గిరిజన సమాజమేనని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశ సంస్కృతిని, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం వందల ఏళ్లుగా పోరాటానికి నాయకత్వం వహించినది గిరిజన సమాజం. భారతదేశ సంస్కృతి, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం గిరిజన సమాజం వందల ఏళ్ల పాటు పోరాటాన్ని నడిపిందన్నారు. గిరిజన సమాజం ప్రకృతిని, ప్రాచీన వైద్య విధానాలను సజీవంగా ఉంచిందన్నారు. గత ప్రభుత్వాలు వెనకబడిన వర్గాల సంక్షేమం గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. వారి అభివృద్ధి కోసం కృషి చేయలేదని ప్రధాని విమర్శించారు. సమాజానికి దూరంగా నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. వారు పండించే దాదాపు 90 అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇచ్చామన్నారు. ఆదివాసీ యువత క్రీడలలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని.. వారిని మరింత ప్రోత్సహించడానికి అనేక క్రీడా సౌకర్యాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆదివాసీలకు చదువు, సంపద, వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వారి సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేశామని.. బడ్జెట్‌ను రూ.25,000 కోట్ల నుంచి రూ.1.25 లక్షల కోట్లకు పెంచామని ప్రధాని వెల్లడించారు.

# గత పాలనలో అనుకున్న ఎక్కువే విధ్వంసం

(మొదటి తరువాయి)

13.5శాతం గ్రోత్ గతంలో సాధించామని తెలిపారు. "2019లో ఒక్కఛాన్స్ అనేమాట చెప్పి అధికారంలోకి వచ్చారు.. నాకు నాలుగు అయిదు నెలలు పట్టింది. జరిగింది చూస్తే అనుకున్న దానికన్నా ఎక్కవ విధ్వంసం జరిగింది" అని తెలిపారు. జీవోలు పెట్టలేదని, సీఏజీకి కూడా లెక్కలు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో విభజన కన్నా ఈ అయిదు సంవత్సరాలు ఎక్కవ విధ్వంసం జరిగిందన్నారు. రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని చెప్పారు. అసమర్ధ పాలన, అభివృద్ది నిరోధక నిర్ణయాలు, ప్రజాసంపద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాములు కోసమే స్కీములు తెచ్చారని విమర్శించారు. అమరావతి నిర్మాణం ఆపారని.. బ్రాండ్‌ను దెబ్బతీశారన్నారు. పోలవరాన్ని పూర్తిచేసి నదులు అనుసంధానం చేయాలి అంటే పట్టించుకోలేదన్నారు. ఏజెన్సీని మార్చి, ఆఫీసర్లను మార్చి రెండు సంవత్సరాలు పట్టించుకోలేదని.. దీంతో డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయిందన్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో ఉపాధి అవకాశాలు పోయాయన్నారు. విద్యుత్ రంగంలో లక్ష 29వేల కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని వెల్లడించారు. 9వేల కోట్లు కరెంటు వాడుకోకుండా వారికి బకాయిలు కట్టారన్నారు. 7. 25 పైసలు పెట్టి ఓపెన్ మార్కెట్‌లో కరెంట్ కొన్నారన్నారు. ఒక వ్యక్తి తప్పుడు విధానాలు ఎలా వెంటాడుతాయో దీనికి ఉదాహరణ అని అన్నారు. ఇసుకపైనా వ్యాపారం చేశారని.. దోపిడీ చేశారని ఆరోపించారు. రూ.30 వేల కోట్లు ఇసుకలో దోపిడీ చేశారన్నారు. మద్యంలో ఇలా కూడా చేయొచ్చు అని మొదటి సారి చూశానన్నారు. వీళ్లదే మ్యానుఫ్యాక్చరింగ్, వీరే రవాణా, వీరే అమ్మారన్నారు. మద్యం షాపుల్లో ఆన్‌లైన్ లేదని.. సాయంత్రానికి ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు రావాలన్నారు. మొన్నటి వరకూ సైకో బ్రాండ్ దొరికిందని... ఇప్పుడు అన్ని దొరుకుతున్నాయనిసీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం 57 శాతం ఓట్లతో ఎన్నికల్లో విజయం సాధించామన్నారు. 1994 ఆర్థిక మంత్రిగా తాను చేసిన బడ్జెట్ ప్రసంగంలోని ప్రకటన 30 ఏళ్ల తర్వాత పరిస్థితులకు తగినట్టుగా నిజమైందన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే

(మొదటి తరువాయి)

ఒరిగిందేమి లేదని కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటిఎంగా మారిందని ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఫైరయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బస్తీ దావఖానాలు నడుస్తున్నాయని ఆయన చెప్పారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆలయాలపై దాడులు జరుగుతుంటే.. ప్రభుత్వం, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చల ద్వారా పరిష్కరించాల్సిన వ్యవహారం.. కలెక్టర్ పై దాడి వరకు వెళ్లింది. సిఎం సొంత నియోజకవర్గంలో దాడి జరగడం, రైతుల అరెస్టులు.. అసలు ఏం జరుగుతుందని సర్కార్‌ను నిలదీశారు. రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు బోనస్ ఇచ్చే సత్తా ఈ సర్కార్ కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీని నెరవేర్చడం లేదుని విమర్శించారు. తెలంగాణలో అభివృద్ధి కుంటుపడిందని.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదన్నారు. మూసీ ప్రక్షాళనకు బిజెపి వ్యతిరేకం కాదని.. పేదల ఇండ్లు కూలగొట్టకుండానే ప్రక్షాళన చేయొచ్చని చెప్పారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా రేవంత్‌రెడ్డి మాటలున్నాయని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు అంటించారు. పేద ప్రజలకు అన్యాయం చేయొద్దని అంటే బుల్డోజర్‌లతో తొక్కిస్తా అంటావా.. తొక్కించు మేము కూడా చూస్తామని సవాల్ విసిరారు. 'సిస్టం మీకు మాత్రమే ఉందా.. మాకు లేదా.. చట్టం లేదా' అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. రేవంత్ ఇలా మాట్లాడితే పేదల కోసం తాము చావడానికి కూడా సిద్ధమని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామన్నారు. వారి కోసం తమ పదవులు త్యాగం చేసేందుకు తాము రెడీగా ఉన్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. 'మా ఎమ్మెల్యే , ఎంపీ పదవులు వదులుకునేందుకు రెడీ. శనివారం రాత్రి బీజేపీ అధ్వర్యంలో మూసీ బాధితుల ఇంట్లోనే ఉంటాం, అక్కడే పడుకుంటాం. మా పార్టీ ఎంపీలు , ఎమ్మెల్యేలు మూసీ , హైడ్రా బాధితుల ఇళ్లలో ఉండాలని నిర్ణయించాం. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తే మేము మూడు నెలలు అక్కడే ఉండేందుకు సిద్ధం. వచ్చే రోజులన్నీ బీజేపీవే. రాబోయే రోజుల్లో మీమే అధికారంలోకి రాబోతున్నం. కేటీఆర్ అరెస్ట్ అంటూ కాంగ్రెస్ డ్రామా ఆడుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు. మహారాష్ట్రలో రేవంత్‌రెడ్డి ఏ మొఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి అబద్దాలు చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మాటలు ప్రజలకు.. మూటలు పార్టీకి అన్నట్లుగా.. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్రలో ఏ ముఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. అశోక్‌నగర్ లైబ్రరీ వద్ద నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇంకా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించలేదు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లలో వైఫల్యం చెందిందన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుచేయలేదని విమర్శించారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో ఈనెల 21 నుంచి 24 వరకు లోక్ మంథన్ నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు

# బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు

(మొదటి తరువాయి)

ఆరోపించారు. లగచర్లలో అధికారులపై దాడికి పాల్పడ్డ వారిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. సంగారెడ్డి జైల్లో లగచర్ల రైతన్నలతో కేటీఆర్ శుక్రవారం ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తమ భూములు తమకే ఉండాలని లగచర్ల రైతులు పోరాడుతున్నారు. మార్కెట్‌లో ఎకరం రూ. 70 లక్షల విలువ ఉన్న భూములను అడ్డికి పావుశేరుకు రియల్ ఎస్టేట్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గుంజేసుకుంటుందని రైతులు చెబుతున్నారు. కేవలం ఎకరం భూమి రూ. 10 లక్షలకు గుంజేసుకుంటున్నారని రైతులు బాధపడుతున్నారు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా రైతులు 9 నెలలగా పోరాటం చేస్తున్నారు. లగచర్ల, హకీంపేటతో పాటు మరో రెండు తండాల ఆడబిడ్డలు రోదిస్తున్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి రాబందు మాదిరిగా వ్యవహరిస్తున్నారు. ఫార్మా కంపెనీలు కాలుష్యమని ఆయన ప్రచారం చేశారు. అదే ఫార్మాను కొడంగల్ తెస్తా.. 3 వేల ఎకరాలు రావాలని పేదల భూములు గంజుకుంటున్నారు. దీంతో స్థానిక రైతులు మర్లబడ్డారు. 9 నెలుగా పోరాటం చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. అధికారుల ముందు నిరసన తెలిపితే దాడుల పేరిట అరెస్టులు చేసి జైల్లో వేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇవాళ లగచర్లలో దుర్మార్గమైన పరిస్థితి నెలకొని ఉంది. కులగణనలో పాల్గొని వచ్చిన పంచాయతీ సెక్రటరీని కూడా అరెస్టు చేసి జైల్లో వేశారు. ఆ సంఘటనలో పాల్గొనలేదు.. అయినా తనను జైల్లో వేశారని ఆ యువకుడు చెబుతున్నాడు. ఇంకో యువకుడు వనపర్తిలో చదవుకుంటున్నాడు. ఈ ఘటన గురించి తెలుసుకుని మా ఇంటి వాళ్లు ఎలా ఉన్నారో అని వస్తే నన్ను కూడా తీసుకెళ్లారని చెప్పారు. 70 మందిని అరెస్టు చేసి రెండు డీసీఎంలలో తీసుకెళ్లారని చెప్పారని కేటీఆర్ తెలిపారు. దుద్యాల మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ అనుచరులు కూడా ఈ దాడుల్లో పాల్గొన్నారు. వారి భూములు కూడా ఈ ఫార్మా విలేజ్‌లో పోతున్నాయి. రమేశ్, నర్సింహులు, రాములు అనే కాంగ్రెస్ కార్యకర్తలు కూడా దాడులు చేశారు. 70 మందిని తీసుకెళ్తే.. తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేశారట. బీఆర్ఎస్ వాళ్లు 21 మందిని రిమాండ్‌కు పంపి.. మిగతా వారిని ఇంటికి పంపించచారట. కేవలం బీఆర్ఎస్ వాళ్లనే మాత్రమే జైల్లో పెట్టాలని అనుముల తిరుపతి రెడ్డి ఆదేశాలు ఇచ్చారట.

## పతంజలికి యజమాని నేను కాదు..

(మొదటి తరువాయి)

హక్కులకు సంబంధించిన మొత్తం విషయాన్ని స్పష్టం చేశారు. ఈ సామ్రాజ్యం మొత్తం దేశ ప్రజలదేనని, వారే లబ్ధిదారులని అన్నారు. పతంజలి ఆస్తులపై కూడా కొందరికి చెడు చూపు ఉందన్నారు. స్వదేశీ కంపెనీ ప్రయాణం గురించి.. దాని సామ్రాజ్యం గురించి కూడా వివరించారు.లక్షల కోట్ల విలువైన ఈ పతంజలి సామ్రాజ్యం మొత్తం, ఇంత పెద్ద ఆచారం ఎలా వచ్చిందో, దాని యజమాని ఎవరు అని ప్రజల దృష్టిలో ఉందని రామ్‌దేవ్ అన్నారు. నిరామయం, యోగా గ్రామ్, పతంజలి యోగపీఠ్, పతంజలి గురుకులం, పతంజలి వెల్‌నెస్, యూనివర్సిటీ మొదలైన వందలాది సేవా సంస్థలను తాము నడుపుతున్నట్లు గుర్తుచేశారు. ఈ పనులతో పాటు, తాము ఈ ప్రచారాన్ని చాలా దూరం తీసుకెళ్లామని చెప్పారు. నేడు మనం దేశం మొత్తం మీద 100కి పైగా పెద్ద సంస్థలను స్థాపించినట్లు తెలిపారు. క్యాపిటల్ మార్కెట్‌లో దీని మొత్తం వాల్యుయేషన్ రూ. లక్ష కోట్ల కంటే ఎక్కువ ఉంటుందని వెల్లడించారు.మన యోగా గురువు సోదర సోదరీమణులు లక్షకు పైగా చోట్ల యోగాను ముందుకు తీసుకెళ్తున్నారని బాబా రామ్‌దేవ్ అన్నారు. ఇందులో ఇక్కడ కనీసం 10 లక్షల మందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. జిల్లా స్థాయిలో 20-25 లక్షల మందికి శిక్షణ ఇచ్చామన్నారు. నేడు కనీసం 25 లక్షలకు పైగా సీనియర్ యోగా ఉపాధ్యాయులు తమతో కలిసి సేవ చేస్తున్నారన్నారు. విద్యా బానిసత్వం, ఆర్థిక సైద్ధాంతిక బానిసత్వం నుంచి విముక్తి పొందడానికి తాము ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు చెప్పుకొచ్చారు.

## ఢిల్లీలో క్షీణించిన వాయు నాణ్యత

(మొదటి తరువాయి)

క్వాలిటీ ఇండెక్స్ 498గా నమోదు అయ్యింది. పాకిస్థాన్‌లోని లాహోర్‌లో ఎయిర్ క్వాలిటీ 770గా రికార్డు అయ్యింది. ఢిల్లీలోని జహంగిర్‌పురి, బవానా, వాజిర్పుర్, రోహిణి, పంజాబీ బాగ్ ప్రాంతాల్లో అత్యధిక స్థాయిలో కాలుష్యం నమోదు అయ్యింది. ఢిల్లీలోని పాలమ్, సఫద్దార్‌జంగ్‌లో 500ఎం, 400ఎం విజిబులిటీ నమోదు అయ్యింది. ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో.. ఆ రాష్ట్ర సీఎం ఆతిషి ఇవాళ తన ఎక్స్ అకౌంట్‌లో ప్రకటన చేశారు. ప్రైమరీ స్కూళ్ల పిల్లలకు క్లాసులు ఆన్‌లైన్‌లోనే కొనసాగనున్నట్లు ఆమె తెలిపారు. మరో వైపు విజిబులిటీ సరిగా లేని కారణంగా విమానాలు, రైళ్ల రాకపోకలకు జాప్యం ఏర్పడుతోంది.

## భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు

(మొదటి తరువాయి)

స్వార్థం కోసం నిస్వార్థంతో పనిచేసే ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారని మండిపడ్డారు. వారి ఫోన్లో ఏమాట్లాడారో చూసామని, భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు.. కలెక్టర్‌ను చంపాలని రెచ్చగొట్టారని ఆయన ఆరోపించారు. పింక్ కలర్ అసలు నాయకుల పాత్ర ఉందో దాన్నంతా ప్రభుత్వం ఎక్స్ రే తీసినట్ట అంతా బయకు తీస్తదని ఆయన అన్నారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టదని, గత ప్రభుత్వ నాయకుల్లా కాదు.. ప్రతి పేదవాడికి ఇళ్లు ఇవ్వాలనేది మా ప్రభుత్వ చిత్తశుద్ధి అని ఆయన అన్నారు.సగం కట్టి వదిలేసిన ఇండ్లపై రివ్యూ చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామన్నారు మంత్రి పొంగులేటి. జనవరి నెల నుంచి తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం అందిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా రైతు పండించిన ప్రతీ గింజ కొంటామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అంతేకాకుండా%ొ% రైతుల కోసం అని కల్లాల బాట, మరో బాట అంటూ ఎవ్వరు పాదయాత్ర చేసి మోకాళు అరగగొట్టుకోవాల్సిన పనిలేదని, డిసెంబర్ లోపు పక్కగా మిగిలిన రైతులకు రుణ మాఫీ చేస్తామని మంత్రి పోగులేటి హామీ ఇచ్చారు. మిగిలిన 13 వేల కోట్లు చెల్లిస్తామని, త్వరలో రైతు భరోసా ఒక కిస్తి చెల్లిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## డిసెంబర్ 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

(మొదటి తరువాయి)

ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఆయా రాష్ట్రాల నుంచి వచ్చే సిఫార్సులను ఆర్థికమంత్రిశాఖ స్వీకరించనుంది. ఈ సమావేశానికి తెలుగు రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సహా ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఇక కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1, 2025న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. గత బడ్జెట్‌లో ఏపీకి భారీ ఆర్థిక సాయాన్ని కేంద్రం ప్రకటించింది. ఈసారి కూడా ఏదొక సాయం చేయొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో తెలుగు దేశం పార్టీ కీలక రోల్ పోషిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌లో మరొకసారి ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత దక్కొచ్చని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. డిసెంబర్ 21న జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బడ్జెట్‌తో పాటు పలు కీలక సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంది. ఆరోగ్యం, బీమాపై జీఎస్టీ మినహాయింపుపై నిర్ణయం తీసుకునే ఛాన్సుంది. అలాగే సాధార వస్తువులపై కూడా పన్ను రేట్ల హేతుబద్ధీకరణను పరిగణించవచ్చని తెలుస్తోంది. రాష్ట్ర మంత్రుల ప్యానెల్ నుంచి వచ్చే సిఫార్సుల ఆధారంగా రేట్లను 12 శాతం నుంచి 5 శాతం వరకు తగ్గించవచ్చని సమాచారం.గత బడ్జెట్‌లో బీహార్, ఏపీకే కేంద్రం ప్రాధాన్యత ఇచ్చిందంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. మిత్రులను మచ్చిక చేసుకునేందుకు మిగతా రాష్ట్రాలను పట్టించుకోలేదని పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. 2025లో ప్రకటించబోయే బడ్జెట్‌లోనైనా ఏవైనా మెరుపులు ఉంటాయేమో చూడాలి.

## సోయాబీన్‌కు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తాం

(మొదటి తరువాయి)


రాహుల్ గాంధీకి చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ ఎన్నికల్లో గెలిపిస్తే పలు హామీలు అమలు చేస్తామని వారికి చెప్పారు. వచ్చే డబ్బులతో తమ బిడ్డలను ఏం చదివిస్తామో.. ఏం తిండి పెడతామో అర్థం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మహారాష్ట్ర రైతుల కోసం మహావికాస్ అఘాడీ కూటమి చారిత్రాత్మక అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. సోయాబీన్ కు క్వింటాలుకు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తామని చెప్పారు. ఉల్లికి కూడా సరైన మద్దతు ధర నిర్ణయించేందుకు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా పత్తికి కూడా మద్దతు ధర ఇచ్చి ఆ రైతులను సైతం ఆదుకుంటామని చెప్పారు. గత మూడు ఎన్నికలలో సోయాబీన్ కు రూ.6వేల రూపాయలు ఎంఎస్పీ ఇస్తామని బీజేపీ వాగ్దానం చేసిందని చెప్పారు. కానీ నేటికీ రైతులు తమ రక్తం, చెమటతో పండించిన సోయాబీన్ కు రూ.3వేల నుండి రూ.4వేల రూపాయలకు అమ్ముతున్నారని చెప్పారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**షాద్ నగర్ నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశం పేట్ మండలం కేశం పేట్ గ్రామంలో కొత్తపెట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన షాద్ నగర్ శాసనసభ్యులు వీర్ల పల్లి శంకర్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం ,మాజీ జడ్పీటీసి విశాల శ్రవణ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యదయ్య యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ అప్ప,నేతలు శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, భాస్కర్ గౌడ్,రూప్ల నాయక్, కృష్ణ రెడ్డి,ఇబ్రహీం,రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## వంగూరు గ్రంథాలయానికి పాఠ్యపుస్తకాల కొరత



**వంగూరు, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** వంగూరు మండల కేంద్రంలో విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన గ్రంథాలయం నామమాత్రంగా మిగిలిపోయింది. మండల గ్రంథాలయానికి సరిపడా పుస్తకాలు లేక, పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం, గ్రంథాలయానికి సరైన వసతులు కల్పించాలని, ప్రజా ప్రతినిధులు మరియు ఉన్నతాధికారులు, ముఖ్యంగా గ్రంథాలయ శాఖ అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. విద్యార్థులు, గ్రంథాలయానికి తక్షణమే నిధులు కేటాయించాలని కోరుతున్నారు.

## గ్రూప్ -4 ఉద్యోగాల్లో సత్తా చాటిన రాచూరు విద్యార్థులు



**వెల్దండ, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** వెల్దండ మండల పరిధిలోని రాచూరు గ్రామంలో గంగ దారి వెంకటయ్య సరూప దంపతుల కుమారుడు శ్రీకాంత్ మరియు కూతురు లలిత గ్రూప్ 4 ఫలితాల్లో సత్తా చాటారు. నాగర్ కర్నూలు జిల్లాలో భూ పరిపాలన విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా శ్రీకాంత్ ఎంపికయ్యాడు. లలిత హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైంది. ఒకే కుటుంబంలో రెండు గ్రూప్ 4 ఉద్యోగాలు సాధించడం పట్ల రాచూరు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## గుండాల గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు



**వెల్దండ, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో ఈరోజు కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొని పూజలో అనుభూతి పొందారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ తన సతీసమేతంగా ఈ పూజకార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రభుత్వ కళాశాల భవనం నిర్మిస్తే కొత్త శకం ఆరంభం

-షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

-ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అంబటి ప్రభాకర్ రూ. 5 లక్షలు, ఆగిర్ శేఖర్ గుప్త 1లక్షా 11వేల విరాళం



**షాద్ నగర్ నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** అత్యాధునిక పద్ధతులతో నాణ్యమైన విద్యను అందించేందుకు స్వచ్ఛందంగా ప్రజలు విరాళాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలతో నియోజకవర్గ పేద విద్యార్థులకు కొత్త శకం ఆరంభం కాబోతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలో నూతనంగా దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ పిలుపుతో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొత్తూర్ మండలం ఎస్.బి పల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ 5లక్షలు, ఆగిర్ శేఖర్ గుప్తా ఒక్క లక్ష11 వేలు రూపాయలు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల నిర్మాణానికి పాటుపడినందుకు ఎమ్మెల్యే వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు ఎంతో బాధ్యతగా తమ కళాశాలగా భావించి విరాళాలు స్వచ్ఛందంగా ఇస్తున్నందుకు ఎంతో కృతజ్ఞతలు అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా అంబటి ప్రభాకర్, ఆగిరి శేఖర్ గుప్త మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్ ఎంతో స్ఫూర్తితో ఈ కళాశాల భవనాన్ని నిర్మిస్తున్నారని చరిత్రలో ఎమ్మెల్యే శంకర్ పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యదయ్య యాదవ్, అగ్గనూర్ విశ్వం, కొంకళ్ళ చెన్నయ్య,విశాల శ్రవణ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,ఇబ్రహీం, బాలరాజు గౌడ్, గోవర్ధన్ గౌడ్, రఘుమా రెడ్డి, నర్సింలు, ముబారక్ అలీ ఖాన్ లింగారెడ్డి రెడ్డి గూడ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా గురునానక్ జయంతి

-గురునానక్ కారణ జన్ముడు

- టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



**కడ్తాల్, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** గురు నానక్ 555వ జయంతి కార్యక్రమం గురువు సర్దార్ చరణ్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, భక్తులు, నాయకులు పాల్గొని ప్రజలకు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, "గురు నానక్ భోదనలు, కీర్తనలు సమాజంలో నేటికీ గురునానక్ గారిని మరువలేని విధంగా చేశాయి. ఆయన నిజాయితీ, ప్రవర్తన, విశ్వాసం, సామాజిక న్యాయం, వివక్షకు వ్యతిరేకంగా ఉండేవారు. గురు నానక్ ఎప్పుడూ కులాన్ని, మతాన్ని విశ్వసించలేదు. మతాల కంటే మానవతవ్యం అన్నింటి కంటే ఉన్నతమైనది అని నమ్మేవారు. ఆయన రాసిన 974 కీర్తనలు నేడు ఈ సమాజం మంచి మార్గంలో ప్రయాణించడానిక దోహదపడుతున్నాయి. మానవతవ్యం, ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించడం ద్వారా ప్రజలంతా మోక్షం పొందుతారని ఎన్నో ఉపదేశాలు ఇచ్చి మానవాళిని సరైన మార్గంలో నడిపిన వ్యక్తి గురు నానక్ గారు నేటి సమాజానికి కారణ జన్ముడు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ యాట నరంహా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకులకు గాయాలు



**వెల్దండ, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** వెల్దండ మండల కేంద్రంలో రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వస్తుండగా అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న ఘటనలో కొండపల్లి రమేష్ మరియు వారణాసి రమేష్ గాయపడ్డారు. వారికి చికిత్స జరుగుతుండగా, విషయం తెలుసుకున్న వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ హాస్పిటల్‌కి చేరుకొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, రషీద్, పుల్లయ్య, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ గా ప్రొఫెసర్ కాశీం నియామకం



**లింగాల, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** లింగాల మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ కాశీం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా నియమితులైన సందర్భంగా గ్రామస్తులు ఘనంగా సంబరాలు నిర్వహిస్తున్నారు. తమ ప్రాంతవాసి ప్రొఫెసర్ కాశీం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా నియమితులవడాన్ని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన ప్రొఫెసర్ కాశీంను పలువురు దళిత నేతలు అభినందించారు. అదేవిధంగా, ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా నియమితులవడాన్ని ప్రజా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కవులు, కళాకారులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.ల

## ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన శ్రీరాములు, జంగయ్యలను సన్మానించిన మాజీ జెడ్పిటీసి దశరథ్ నాయక్



**కడ్తాల్ 15, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** కడ్తాల్ మండలంలోని అనుమాన్ పల్లి గ్రామానికి చెందిన సిల్వేరు శ్రీరాములు, కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన గోరేటి జంగయ్యలు ఇటీవల డీఎస్సీలో టీచర్ ఉద్యోగం సంపాదించిన వారిని జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పూలమాలతో సన్మానించారు. ఈరోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం అంటే అంత ఈజీ కాదని దాని వెనకాల వారు పడిన శ్రమను తాను అర్థం చేసుకోగలనని అన్నారు. ఫ్యామిలీలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం వస్తే ఆ ఫ్యామిలీ మొత్తం అభివృద్ధి చెందినట్టేనని సూచించారు. కాబట్టి ఉద్యోగం సంపాదించిన వారికి మరొకసారి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు లక్ష్మణాచారి వెంకటేష్ కర్ణాకర్ రాజు శ్రీనివాస్ అంజి మోతిలాల్ పాండు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న రంగారెడ్డి జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు



**హైదరాబాద్ నవంబర్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా సబ్ జూనియర్ అండర్ 08, 10, 12, 14 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలను రంగా రెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ నిర్వహిస్తున్నట్టు వెల్లడించింది. రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ గోపి మాట్లాడుతూ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం (ఎల్బీ నగర్) పరుగు, జంపింగ్, త్రోయింగ్ ఈవెంట్స్ పోటీలు ఉంటాయని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేస్తామని తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన అమ్మవారి బ్రహ్మోత్సవం





## -ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కడ్తాల్, నవంబర్ 15,(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభోవంగా అంగరంగా వైభ వంగా ప్రారంభమైనాయి. భక్త జన సందోహం మధ్య ఆలయ బ్రహ్మోత్స వాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శు క్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా అమ్మవారి క్షీరాభిషేకం, విశేష అలంకరణ, కుంభ హారతి కార్యక్రమాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలి పంతునాయక్, ఆలయ ఈఓ స్నేహలత, పీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, తహసీల్దార్ జ్యోతి కుటుంబ సభ్యులు పాల్గొని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి క్షీరాభిషేకం కుంభ హారతితో ప్రజలకు ఉన్న కష్టాలు తొలిగిపోయి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. రైతులు సాగు చేసిన పంటలకు ఎలాంటి హాని కలుగకుండా అమ్మవారు చల్లని దీవెనలు అందించాలని కోరారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ట్రస్ట్ చైర్మన్ శిరోలి పంతు నాయక్, ఈఓ స్నేహలత పేర్కొన్నారు. అమ్మవారి క్షీరాభిషేకం, కుంభ హారతి కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో గావించారు. కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ, శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, హన్మనాయక్, బిక్య నాయక్, బిచ్చ నాయక్, తులసీరాంనాయక్, ఆర్పి. భాస్కర్, రాహుల్, లక్పతి నాయక్, జోహార్ లాల్, చెగురి వేంకటేశ్, గణేష్, సుమన్, అమృతనాయక్, ఆలయ అర్చకులు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి రావాలి.

## -జిల్లా కలెక్టర్ఆదర్శ సురభి



**వనపర్తి నవంబర్ 15 (నీలగిరి ఎక్స ప్రెస్):** నవంబర్ 17, 18 తేదీల్లో టీజీపీఎస్సీ నిర్వహించే గ్రూప్-3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 8312 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా రాసేందుకు 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులంతా నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. నవంబర్ 17వ తేదీన పేపర్ 1 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. పేపర్ 2 పరీక్ష మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కానుండగా 1:30 లోపే కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. నవంబర్ 18వ తేదీన పేపర్ 3 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. నిర్దేశిత సమయం దాటిన తర్వాత, అభ్యర్థులను లోపలికి అనుమతించేది ఉండదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు.పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు, విద్యార్థులకు చెక్ చేసి పంపడం తదితర అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు తెలియజేశారు.

# కార్మిక హక్కులకై ఉద్యమిద్దాం..

## -ఏఐటీయూసీ వనపర్తి జిల్లా కార్యదర్శి మోష




**వనపర్తి నవంబర్ 15 (నీలగిరి ఎక్సప్రెస్):** కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను కార్మికులు సంఘటితంతో ప్రతిఘడించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం AITUC కార్యాలయంలో ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులకు పనిగంటలు పెంచే విధంగా నిర్ణయాలు అమలు చేసిందన్నారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని నేడు బిజెపి ప్రభుత్వం 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు అసంఘటిత రంగంలో కార్మికులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని కార్మికుల భద్రతను బిజెపి ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని కార్మికుల అందరికీ పిఎఫ్. ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నేషనల్ మానిటర్ పైప్ లైన్ (%చీవీూ%) పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను నీరుగార్చి ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తుందని తద్వారా ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదన్నారు. సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని సెకండ్ ఏఎన్ఎం ల పోస్టులు పెంచాలని.డిమాండ్ చేశారు. మరోవైపు ఆటో కార్మికులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చిన కూడా నేటికి కూడా ప్రభుత్వ హామీ నెరవేరలేదన్నారు.. గిరాకీలు లేక ఆటో కార్మికుల జీవితాలు దుర్భలంగా ఉన్నాయని. తెచ్చిన అప్పులకు ఈఎంఐలు కట్టలేక ఆటో కార్మికులు ఆందోళనలో ఉన్నారన్నారు.. రాష్ట్రంలో మినిమం పే స్కేల్ అమలు కావడం లేదన్నారు. బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు నందు సైట్ ఓపెన్ కాకపోవడంతో చాలామంది బిల్డింగ్ కార్మికులు సంక్షేమ నిధులకు దూరమవుతున్నారన్నారు.. తక్షణమే ఆగిపోయిన సైట్ ను ఓపెన్ చేసి పెండింగ్ లో ఉన్న క్లైమ్ లను పరిష్కరించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.. ఆల్ హమాలి వర్కర్స్ కు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. స్వీపర్లుగా పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని మిషన్ భగీరథలో ఏజెన్సీలదే ఇష్టారాజ్యంగా మారిందని. ఏజెన్సీలను ప్రభుత్వం కట్టడి చేయాలన్నారు. షాపింగ్ మాల్ లలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఉద్యోగ మరియు ఆరోగ్య భద్రత కల్పించి శ్రమ దోపిడిని అరికట్టాలన్నారు ఎనిమిది గంటల పని విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు..పని ప్రదేశంలో మహిళలకు రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో %ూ×ుఖజ% గౌరవ అధ్యక్షులు భరత్ జిల్లా అధ్యక్షులు శ్రీహరి.ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ఉపాధ్యక్షులు శ్రీరామ్. లక్ష్మీ దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హాజిపల్లి చెరువులో వదిలిన చేప పిల్లలు







**హాజిపల్లి, నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హాజిపల్లి గ్రామంలోని చింతకుంట చెరువులో చేప పిల్లలను వదిలే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రభుత్వంచే పంపిణీ చేయబడిన చేప పిల్లలను చెరువులో వదిలి గ్రామ ప్రజలకు ఆర్థిక వనరులు పెంచేందుకు ఈ చర్య చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సింగారం సుదర్శన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సదుల రామప్ప, సింగారం జగన్, ఇసునాతి సత్తయ్య, సదుల రామస్వామి, ఇసునాతి సురేందర్, సింగారం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిగూడ హైవేపై వ్యక్తి మృతి, మిస్టరీగా మారిన ఘటన




**షాద్‌నగర్, నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)** బుచ్చిగూడ హైవే వద్ద ఒక వ్యక్తి మృతి చెందడం మిస్టరీగా మారింది. షాద్‌నగర్ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పెంజర్ల గ్రామానికి చెందిన కావలి మహేష్ అనే వ్యక్తి, తన స్నేహితుడు కొత్తూరు సంజీవతో కలిసి రంగాపూర్ గ్రామం నుండి షాద్‌నగర్ వైపున వెళ్తుండగా, హైవే పక్కన ఒక వ్యక్తి బోర్లాపడి కనిపించాడని తెలిపారు. వాహనాన్ని ఆపి పరిశీలించగా, మృతి చెందిన వ్యక్తి వయస్సు సుమారు 30-35 సంవత్సరాల మధ్యగా ఉండి, టీ-షర్ట్ ధరించి ఉన్నట్లు గుర్తించారు. మృతదేహం పక్కన AP 39 CA 8096 నంబర్ ఉన్న బైక్ ధ్వంసమై పడి ఉంది. మృతుడి కుడికాలు, కంటి పైన గాయాలు స్పష్టంగా కనిపించాయి. బైక్ ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. వ్యక్తి తనంతట తానుగా బైక్ మీద స్పీడుగా కిందపడి చనిపోయాడా, లేక గుర్తు తెలియని వాహనం ఢీకొని మరణించాడా అనే కోణంలో విచారణ చేపట్టారు. మరణానికి గల కారణాలను వెల్లడించేందుకు పోలీసులు శవపరీక్ష నివేదిక కోసం ఎదురుచూస్తున్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్ , నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు.నందిగామ మండల,మోత్కూల గూడ గ్రామానికి చెందిన వానరసి పెట్టమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన వానరసి హనుమంతు పెద్ద కుమారునికి పలబ్దిదారులకు 18,000 రూపాయల చెక్కులను అందచేశారు.ఈ కార్యక్రమంలో మోత్కూల గూడ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకరయ్య, కుమార్, హరీష్, శంకర్, నరసింహ, రామస్వామి,ఎలీషా మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కళ్యాణంలో పాల్గొన్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**కేశంపేట్ నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కేశంపేట్ మండలంలోని లింగందన గ్రామంలో శ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కళ్యాణం అనంతరం గ్రామస్తులు విష్ణువర్ధన్ రెడ్డిని ఘనంగా సత్కరించి షాలువా కప్పి గౌరవం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, కుమార్ గుప్త, నరేందర్ రెడ్డి, కల్వకొలు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గుండెల్లో ప్రజలమనిషిగా డాక్టర్ బాలకిష్టయ్య చిరస్థాయిగా ఉంటారు

-డా,,బాలకిష్టయ్య వైద్య సేవలు స్ఫూర్తి కలిగించే విధంగా కాంస్య విగ్రహం ఏర్పాటు

-సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీమంత్రివర్యులు

**వనపర్తి నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజల మనిషి డాక్టర్ బాలకిష్టయ్య శతజయంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని విగ్రహానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకిష్టయ్య తన వైద్యవృత్తితో ఎంతోమంది పేద ప్రజల ప్రాణాలు కాపాడి ప్రజా డాక్టర్ గా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఆయన 25ఏండ్లు సర్పంచ్,ఛైర్మెన్ గా పదవులు నిర్వహించి ముందు చూపుతో ఆనాడే వనపర్తికి శాశ్వత మంచినీటి పథకం ఏర్పాటు చేశారని రెండు సార్లు ఎం.ఎల్. ఎగా చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి సాధించారు అని అందులో మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,హైస్కూల్ తో పాటు జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేసి విద్యా వైద్యం అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థినిల కోసం ప్రత్యేకంగా మహిళా జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేశారు అని అన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడంలో డాక్టర్ బాలకిష్టయ్య కృషి మరువలేనిది అని అన్నారు. బాలకిష్టయ్య ప్రధాన అనుచరులు బలరామ్ అనాడే ప్రజల మనిషి పేరుతో వారి జీవిత విశేషాలతో పుస్తకం ఆవిష్కరణ చేశారని మరోసారి రెండవ సంకలనం వచ్చే విధంగా కృషి చేయాలని అందుకు నా సహకారం ఉంటుందని అన్నారు. డాక్టర్. భూపేష్ మాట్లాడుతూ బాలకిష్టయ్య వ్యక్తి కాదని ఒక శక్తి,ఒక వ్యవస్థ అని మాతో పాటు ఎందరికో వారు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. వారి పేరిట ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందుకు సహకరిస్తున్న నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బి.లక్ష్మయ్య,గట్టు యాదవ్, ,వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్, గంధం.బాలపీరు, గంధం.పరంజ్యోతి కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచే.రవి,గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్,మతీన్, జోహేబ్ హుస్సేన్, సూర్యవంశపు.గిరి ,మాణిక్యం, మహేశ్వర్ రెడ్డి, చిట్యాల.రాము, నందిమల్ల. రమేష్, ఆరీఫ్, A.K .పాషా, ముదుసార్, ఎన్.సుబ్బు, ఎన్.రవి,ఖాదర్ ,శిరిగిరి.మన్నెం, ఖాధర్పా,వజ్రాల. రమేష్,మరియు, డాక్టర్. బాలకిష్టయ్య అభిమానులు బలరాం,స్వరాజ్యం , పలుస.శంకర్ గౌడ్,గంధం .నాగరాజు మల్యాల. బాలస్వామి, అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.




## కార్తీక పౌర్ణమి సందర్భంగా అయ్యప్ప కొండపై అభిషేకం, అన్నదానం

**ఆమనగల్లు, నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆమనగల్లు అయ్యప్ప కొండ వద్ద శ్రీ పోలోజు శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో భక్తి పరమైన అభిషేకం మరియు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఆధ్యాత్మిక భక్తిని చాటుకున్నారు. కార్యక్రమానికి గురుస్వాములు కృష్ణ స్వామి, అశోక్ స్వామి, నరసింహ స్వామి, శ్రీనివాస్ రెడ్డి, గిరిబాబు, గోపి, చెన్నకేశవులు తదితరులు హాజరయ్యారు. భక్తుల సందోహంతో అయ్యప్ప కొండ మరింత ప్రశాంతతను సంతరించుకుంది.



## త్రిలింగేశ్వర స్వామి దేవాలయములో పూజలు

**భువనగిరి నవంబర్,15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ క్యామ మల్లేష్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, బూడిద బిక్షమయ్య గౌడ్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా నాయకులు, ర్యాకల శ్రీనివాస్ తదితరులు పూజల్లో పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలలో వనపర్తి విద్యార్థుల ప్రతిభ



**వనపర్తి నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బాలల దినోత్సవంను పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో వనపర్తి బాయ్స్ హైస్కూల్ కు చెందిన D. సాయి వరుణ్, U. ప్రభాస్ లు డ్రాయింగ్, D . సాయి వరుణ్ వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.వీరికి శుక్రవారం శాంతా బయోటెక్ అధినేత వరప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ మాజీ సలహాదారు కె.వి.రమణాచారి, సరస్వతి అధ్యక్షులు ఆచార్య ఎల్లూరు శివారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో బహుమతుల ప్రధానం చేశారు.

**-అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు**

బాలల దినోత్సవంను పురస్కరించుకొని

తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిభ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వనపర్తి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు డి. సాయి వరుణ్, యు.ప్రభాస్ లను పాఠశాల ప్రిన్సిపాల్ తారాబాయి, అధ్యాపకులు రవీందర్ గౌడ్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## భూదాన భూములను చెర విడిపించాలి

-సర్వోదయమండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్

**వనపర్తి నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రంలోఅన్యాక్రాంతమైన భూదాన భూముల చెర విడిపించి, పేదలకు పంపిణీ చేయాలని సర్వోదయమండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు జే రమేష్, జిల్లా కార్యదర్శి రాబర్ట్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆచార్య వినోబా భావే 42వ వర్ధంతిని సర్వోదయం మండలి వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి అంబేద్కర్ చౌక్ లో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వినోబా భావే దేశమంతా పర్యటించి 44 లక్షల ఎకరాల భూమిని భూదానోద్యమం ద్వారా సేకరించాలన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 50వేల ఎకరాల భూమిని సేకరించి పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతర కాలంలో దాతల వారసులు, ఇతరులు ఆ భూములను ఆక్రమించారన్నారు. ఆ భూముల చెర విడిపించి పేదల ఇళ్ల స్థలాలకు, వ్యవసాయానికి పంపిణీ చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం భూదాన యజ్ఞ బోర్డును రద్దు చేసిందన్నారు. ఫలితంగా భూదాన భూములు దాతల పేరిట రికార్డుల్లో నవోదయ్యాయన్నారు. ప్రస్తుతం చాలా భూములు వారి వారసులు అనుభవిస్తున్నారన్నారు. అప్పట్లో సేకరించిన భూమిలో కొంత భూమిని పంపిణీ చేయలేదన్నారు. ఆ భూములను పక్కలో ఉన్న పట్టేదారులు ఆక్రమించారన్నారు. స్వాతంత్రం అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూదాన్ ఉద్యమం జరిగిందని, ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉందన్నారు. భూదాన ఇద్ద బోర్డును పునరుద్ధరించాలని కోరారు. వారసులు ఆక్రమించుకున్న, అన్యాక్రాంతమైన భూములను వెంటనే స్వాధీనం చేసుకొని వినోబా భావే ఆశయ సాధన కోసం పేదలకు పంపిణీ చేయాలన్నారు. జిల్లా కమిటీ సభ్యుడు శ్రీరామ్, గోపాలకృష్ణ, భరత్ తదితరులు మాట్లాడారు. శ్రీహరి, మోష ,లక్ష్మీనారాయణ, ఎత్తం మహేష్, రమణ, రాంబాబు శ్రీదేవి, ప్రదీప్ ,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ కు భారతీయ స్ఫూర్తి సేవారత్న నేషనల్ అవార్డు

**హైదరాబాద్ నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉ ద్యమాలకు మరియు సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి పేద విద్యార్థులు అభ్యున్నతి కోసం పాటుపడిన సోషల్ యాక్టివిస్ట్ చంటి ముదిరాజ్ కు సోషల్ సర్వీస్ విభాగంలో భారతీయ స్ఫూర్తి సేవారత్న నేషనల్ అవార్డ్ పొందారు. చంటి ముదిరాజ్ ఎన్నో సంవత్సరాలుగా ఎన్జీవోలో పనిచేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చంటి ముదిరాజ్ చేస్తున్న సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో హానర్ చంటి ముదిరాజ్ చేసిన సంఘ సేవ, సామాజిక సేవకు గుర్తించిన స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో హానర్ విశ్లేషించి గౌరవప్రదంగా భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో చంటి ముదిరాజ్ కు భారతీయ స్ఫూర్తి సేవారత్న నేషనల్ అవార్డు అందించారు. సామాజిక సేవలో ఎప్పుడు ముందుండే చంటి ముదిరాజ్ ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు. అటు ఆర్టీఐ సంస్థతో విధ్యారులకు విద్య పరంగా, ప్రజలకు, మహిళలకు అనేక రంగాల్లో సహాయాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి భారతీయ స్ఫూర్తి సేవరత్న నేషనల్ అవార్డు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ అవార్డు పొందడం పట్ల అభిమానులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రమేష్, ఆర్టీఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,గంగా రజినీ ప్రియ, తదితరులు పాల్గొన్నారు.




## రామేశ్వరంలో అన్నదాన కార్యక్రమం



**ఫరూక్ నగర్ నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):** షాద్ నగర్ ఫరూక్ నగర్ మండల్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం రామేశ్వరంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నదాన వితరణ కార్యక్రమం చేయడం జరిగింది ప్రతి పౌర్ణమి రోజు అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈరోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తజనులకు అన్న ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు అన్న ప్రసాద వితరణ దాత ప్రముఖ వ్యాపారవేత్త అగిరు విష్ణుమూర్తి గారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ శివ కరుణాకర్ గుబ్బ చంద్రశేఖర్ అశోక్ వీరేష్ పొల బాలరాజు గాజవాడ యశ్వంత్ రాజ్ గడ్డం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ ఛైర్మన్ నరకుడు వెంకటయ్యను సన్మానించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు

**వర్ధన్నపేట నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించిన నరుకుడు వెంకటయ్యను తన నివాసంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం మార్కెట్ చైర్మన్ వెంకటయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య,జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్,జిల్లా కన్వీనర్ తాటికయాల వివేకానంద జిల్లా కో కన్వీనర్ జంగలి భాస్కర్, మండల కన్వీనర్ మంద అమరేందర్,నాయకులు చింత మురళి,దుప్పెల్లి రమేష్, తుమ్మల రాజులు పాల్గొన్నారు.



# సామ నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజా సంఘాల డిమాండ్



**తెలకపల్లి, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలకపల్లి మండల పరిధిలోని బొపెల్లి గ్రామంలో నెల రోజుల క్రితం తన సొంత ఇంటిలో ఉరి వేసుకుని చనిపోయిన నవీన్ మృతి మిస్టరీగా మారింది. నవీన్ తల్లిదండ్రులు, "మాకు న్యాయం జరగలేదు" అని వాపోయారు. వివరాల్లోకి వెళితే, బొపెల్లి గ్రామానికి చెందిన బీసీ కులానికి చెందిన అమ్మాయి, మాల సామాజిక వర్గానికి చెందిన అబ్బాయి నవీన్, 2 సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం తెలిసిన అమ్మాయి బంధువులు తంగేళ్ల నారాయణ, తంగేళ్ల విజయ్, హైదరాబాదులో ఉంటున్న తమ బంధువుల ఇంటికి నవీన్‌ను పిలిపించి విపరీతంగా కొట్టి చిత్రహింసలు పెట్టారు. అదేవిధంగా, కులం పేరుతో దూషించి, "అమ్మాయి జోలికొస్తే ప్రాణాలు తీస్తాం" అని బెదిరించారు. ఫోన్ చేసి మరి తంగేళ్ల విజయ్, "చంపేస్తా" అని బెదిరించాడు. 17/10/2024న తన ఇంటిలో చనిపోయాడు. తెలకపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. నవీన్ తల్లిదండ్రులు, "మాకు న్యాయం జరగలేదు" అని డీఎస్పీ దగ్గరకు వెళ్ళారు. డీఎస్పీ, "ఈ కేసులో బలం లేదు, మీరు కాంప్రమైజ్ చేసుకోవాలి" అని సూచించారు. పౌర హక్కుల సంఘం, కుల నిర్మాణ పోరాట సమితి, తెలంగాణ ప్రజా ఫ్రంట్, తెలంగాణ నిర్వాసిత వ్యతిరేక పోరం, పాలమూరు అధ్యయన వేదిక, సి ఎల్ సి బియ్యం, కే ఎన్ పి ఎస్ వంటి సంస్థలు బొపెల్లిలో పర్యటించి, నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేశారు. వాళ్లకు కొన్ని ఆసక్తికరమైన నిజాలు బయటపడ్డాయి. "దళిత యువకుడు ఆత్మహత్య" అనే వార్తను ప్రసాద సాధనాల ద్వారా తెలుసుకొని రావడం జరిగింది. సామ నవీన్‌కు న్యాయం జరిగేటట్లు చూడాలని, జిల్లా ఎస్పీని ఈ కేసు పై విచారణ జరిపి న్యాయం జరిగేటట్లు చూడాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ముచ్చింతలలో ఘనంగా మహా కృతిక దీపోత్సవం





**శంషాబాద్, నవంబర్ 15 (నిలగిరి న్యూస్):**
కార్తీక పౌర్ణమి సందర్భంగా శంషాబాద్ మండలంలోని ముచ్చింతల గ్రామంలో మహా కృతిక దీపోత్సవం వైభవంగా నిర్వహించబడింది. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న శ్రీ సమతామూర్తి ఆవరణంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ పాల్గొని దీపారాధన చేశారు. కార్తీక దీపోత్సవం పుణ్యదినాన, భక్తుల పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీర్వాదాలను అందుకున్నారు. దీపారాధన అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున దీపారాధనతో భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహం మరింత పెరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## డ్రైనేజీ అవుట్ లెట్ కోసం సాహెబ్ నగర్

# రైతులతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమావేశం



**ఎల్బీనగర్, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బి.ఏన్.రెడ్డి నగర్ డివిజన్ శివారు కాలనీల డ్రైనేజీ అవుట్ లెట్ కోసం సాహెబ్ నగర్ గ్రామ రైతులతో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మూడు రోజుల క్రితం తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, కొందరు రైతులు తగు నష్టపరిహారం ఇవ్వాలని కోరడంతో, సుధీర్ రెడ్డి ఎల్.బి.నగర్ జోన్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్ మరియు టౌన్ ప్లానింగ్ ఏ.సీ.పీ. శ్యామ్సాన్ గార్లను తన కార్యాలయానికి పిలిపించి, రైతుల అనుమానాలు నివృత్తి చేశారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, "సాగర్ కాంప్లెక్స్ నుండి వచ్చే వరద నీటిని కాప్రాయ్ చెరువులోకి రాకుండా, గుర్రంగూడ ఫారెస్ట్ నుండి విపశ్యన ధ్యాన కేంద్రం మీదుగా దిగువన ఉన్న శ్రీ గాయత్రినగర్, పాపిరెడ్డి కాలనీ మరియు క్రిస్టల్ విల్లాస్ మీదుగా తీసుకెళ్లి, మునగనూర్ మీదుగా అంబర్ పెట్ శివారులో కలిపి, బి.ఏన్.రెడ్డి నగర్ శివారు 21 కాలనీలలో నెలకొన్న వరద మరియు డ్రైనేజీ సమస్య తీర్చడానికి ఒక ప్రణాళిక చేయడం జరిగింది" అని వివరించారు. ఈ ప్రణాళికలో భాగంగా, ట్రంక్ లైన్ పనులు క్రిస్టల్ విల్లాస్ ఎదురుగా ఉన్న రైతుల పొలాల వరకు వచ్చి ఆగిపోవడంతో, రైతులకు తగు నష్టపరిహారం ఎలా ఇవ్వాలనే విషయంపై అధికారులను అడిగి, రైతులకు వివరించారు. అధికారులు మాట్లాడుతూ, "రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం నుండి తగు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుంది" అని తెలిపారు. సుధీర్ రెడ్డి, "ఏ ఒక్క రైతు నష్టపోకుండా తగు చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం నుండి తగు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుంది" అని అన్నారు. రైతులు సహకరిస్తే త్వరలోనే ఈ ట్రంక్ లైన్ సమస్య ఒక కొలిక్కి వస్తుందని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారస పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, రైతులు జక్కిడి మోహన్ రెడ్డి, జక్కిడి శేఖర్ రెడ్డి, జక్కిడి శ్రీనివాస రెడ్డి, జక్కిడి సుధాకర్ రెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, జక్కిడి హర్షవర్ధన్ రెడ్డి, జక్కిడి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారా మెడికల్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**-జనగామ జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ నవంబర్ 15, నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ పారా మెడికల్ బోర్డు సెక్రటరీ నోటిఫికేషన్ అనుగుణంగా జనగామ ప్రభుత్వ వైద్య కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్సు (రెండేళ , డిప్లొమా ఇన్ ఆప్తాలమిక్ అసిస్టెంట్ కోర్సు (రెండేళ్ళ)కు గాను అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఆయా కోర్సులకు బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. దరఖాస్తుల సమర్పనకు ఈ నెల 20న చివరితేదీ అని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల వెబ్ సైట్ లో www.gmcjangaon.org సంప్రదించాలని సూచించారు.

# తిరుమలలో వైభవంగా కార్తీక పౌర్ణమి గరుడసేవ



**తిరుమల, నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కార్తీక పౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకుని తిరుమలలో శుక్రవారం రాత్రి గరుడసేవ ఘనంగా జరిగింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడవాహనంపై తిరుమల మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల కోలాహలంతో తిరుమల పర్వతం పులకించిపోయింది. గరుడవాహనంపై స్వామివారి దర్శనం ప్రత్యేకమైన పుణ్యప్రదంగా భావిస్తారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు స్వామివారి కృపకు పాత్రులయ్యారు. పౌరాణికంగా 108 వైష్ణవ దివ్యదేశాలలో గరుడసేవకు ఉన్న విశిష్టత తిరుమలలో మరోసారి చాటబడింది. స్వామివారి గరుడసేవ ద్వారా భక్తులు తమ పాపాలు తొలగిపోతాయని విశ్వసిస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ శ్రీ బి.ఆర్. నాయుడు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, తిరుపతి ఎస్పీ శ్రీ సుబ్బరాయుడు, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు. తిరుమలలోని ఆలయ ప్రాంగణం భక్తుల హర్షధ్వానాలతో మార్మోగిపోయింది.

# వెల్దండ విద్యార్థికి గ్రూప్- 4 ఉద్యోగం



**వెల్దండ, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండలానికి చెందిన కూన కృష్ణయ్య, ప్రసన్న దంపతుల కుమారుడు ప్రదీప్, ఇటీవల ప్రకటించిన గ్రూప్-4 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ప్రదీప్ ఓయూ యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించడం పట్ల తోటి స్నేహితులు, బంధుమిత్రులు అభినందించారు.

# సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ఇంటర్ స్కూల్స్ కాంపిటీషన్

**-పాల్గొన్న నీటి వనరుల అభివృద్ధి సమస్త మాజీ చైర్మన్ వి.ప్రకాష్**





**జూబ్లీహిల్స్, నవంబర్ 15, నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నేటి పిల్లలు గురు బ్రహ్మ గురు విష్ణుకు బదులు గూగుల్ బ్రహ్మ గూగుల్ విష్ణు అని చెప్తున్నారని అని గూగుల్ చాలా మంచిదని గూగుల్లో ఒకరోజు ముందు పాఠాలు చదువుకోవడం తప్ప ఎలాంటి చాటింగ్ లు ఇతర పోస్టులు విద్యార్థులు చూడకూడదని నీటి వనరుల అభివృద్ధి సమస్త మాజీ చైర్మన్ వి.ప్రకాష్ అన్నారు. సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు, వారం రోజులపాటు జరిగిన ఇంటర్ స్కూల్స్ కాంపిటీషన్ విద్యార్థులందరికీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ సంస్కృతిలో చాలా మంచి విద్య అందిస్తున్నారని విద్యార్థులను అన్ని రంగాలుగా తీర్చిదిద్దేందుకు మేనేజ్మెంట్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో బాస్కెట్బాల్ కోచ్ జనరల్ సెక్రటరీ చెరిగిరి పవన్ మాట్లాడుతూ విద్యార్థులను చదువు తో పాటు క్రీడలు చాలా ముఖ్యమని అన్ని క్రీడల్లో విద్యార్థులను సంస్కృతి స్కూల్స్ దిద్దుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాలల చైర్మన్ మంగళారపు లక్ష్మణ్ చైర్మన్ డైరెక్టర్ భవాని, ప్రిన్సిపల్స్ జ్యోతిర్మయి సుబ్బలక్ష్మి జయంతి పలువురు తల్లిదండ్రులు విద్యార్థులు పెద్దలు పాల్గొన్నారు.